నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
18వ వసంతంలోకి ...
శుక్రవారం 25 ఏప్రిల్ 2025 పేజీలు 05



## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

**ఆదిలాబాద్ (బజారత్నూర్ ),సూర్య మేజర్ న్యూస్ :**



భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు ను గురువారం బజార్హత్నూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఎంపీ గొడెం నగేష్, శాసన సభ్యులు అనిల్ జాదవ్ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించినారు వీరు మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా రైతులు తమ భూ సమస్యలను తొందరగా పరిష్కరించుకోవచ్చని అన్నారు.

# భూభారతి చట్టం ద్వారా రైతు సమస్యల పరిష్కారం



### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కెరెమెరి, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని కెరమెరి మండలం కేస్లగూడ గ్రామంలోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూభారతి చట్టంలో అప్పిలు వ్యవస్థ చాలా కీలకమైనదని అన్నారు. రైతుకు అన్యాయం జరిగితే ఆ ఫీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, రాజస్వ మండల అధికారి, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు.గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, వి ఆర్ ఓ / వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించడం జరుగుతుందని, విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు. ( మిగితా..2లో )

#### గ్రామ పాలన అధికారుల నియామకంతో

## భూసమస్యలకు సత్వర పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు విస్తృతంగా కొనసాగుతున్నాయి.గురువారం నర్సాపూర్. జి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు సులువుగా పరిష్కరించేందుకు వీలుగా నూతన భూభారతి చట్టం రూపొందించబడిందని తెలిపారు. గ్రామాల్లో గ్రామ



పాలన అధికారులను నియమించడం ద్వారా, ప్రజల భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఎంతోమంది అనుభవజ్ఞులైన అధికారులు, భూ చట్టాల నిపుణులు, న్యాయ నిపుణులు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకొని, ఎన్నో



రాష్ట్రాల భూ చట్టాలను పరిశీలించిన తర్వాత సమగ్ర భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. నూతన భారతి చట్టం అమలుతో తహసీల్దార్ స్థాయిలోనే ఎన్నో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు. అన్ని భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి నిర్ణీత గడువును విధించారని తెలిపారు. సాదా బైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రాబోతుందని అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి భూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకై రైతుల పట్టాదారు పాసుపుస్తకం లో వారి భూములకు సంబంధించి వివరాలను మ్యాపింగ్ రూపంలో పొందుపరుస్తారన్నారు.ఈ సమావేశంలో భాగంగా రైతుల ఎదుర్కొంటున్న పలు భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టం ద్వారా అన్ని భూ సమస్యల పరిష్కారం లభిస్తుందని వారికి హామీ ఇచ్చారు.ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పుష్పలత, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, రైతులు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి పూర్తి ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి సంతోష్, టాస్క్ ఆర్.సి. మేనేజర్ జి. సాయికుమార్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉ పాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి, సి++, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ&ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18-30 సం.ల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు.అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ లోగా తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ నెల 28వ తేదీన శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## భూ భారతి' తో

### భూమి సమస్యలకు పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**భీమిని ఎప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం తీసుకొచ్చిన భూబారతితో భూమి సమస్యలకు పరిష్కారం లభించే విధంగా ప్రభుత్వం రూపొందించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు, గురువారం భీమిని లో ఏర్పాటు చేసిన భూబారతి పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అసిస్టెంట్ కలెక్టర్ మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఇకముందు రైతులకు నెలకొన్న భూమి సమస్యలపై పరిష్కారం దొరుకుతుందని రైతులు అవగాహనతో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు.ఇంకా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రావు,నర్సింగ్‌రావులు మాట్లాడుతూ టీఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి రైతుల పాలిట గుదిబండగా మారిందని అన్నారు.దీంతో సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీ సుకువచ్చిన భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూప నుందని అభిప్రాయ పడ్డారు. ధరణీ లో కాస్తు కాలం లేక పోవటంతో అనేక మంది రైతులు ఇబ్బందులు పడ్డారని ..ఇక ముందు భూబారతితో ఆ సమస్య ఉండదని తెలిపారు. అనేక మంది రైతుల సాదా బైనామలు పెండింగ్‌లో ఉన్నాయని ముందు ముందు ఆ సమస్యలు తీరనున్నయని తెలిపారు.ఈ అవగాహన సదస్సులో ఆర్డీవో హరికృష్ణ ,తహశీల్దార్ బికర్ణ దాస్ ,ఎంపిడిఓ గంగామోహన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంధం లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అవక తవకలు



### - పారదర్శకత లేని ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు
### - అనర్హులతో నిండిపోయిన జాబితాలు, ఆర్థిక స్తోమత కలిగిన వారికి జాబితాలో పేర్లు.

**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జాబితా గందరగోళంగా ఉందని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబాల మహేందర్ మాట్లాడుతూ అసలైన లబ్ధిదారులను గుర్తించడంలో పూర్తిగా విఫలమైంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించడానికి వార్డు కమిటీలను కూడా వేశారు, వార్డు కమిటీలు వేయడంలోనే ఈ పథకం పట్ల పారదర్శకత లోపించింది. వార్డు ప్రజలతో మీటింగ్ ఏర్పాటు చేసి దాంట్లో ఎన్నుకోవలసిన కమిటీలను అప్పుడున్న కౌన్సిలర్లు తమకి ఇష్టం వచ్చిన వారితో ఏర్పాటు చేశారు.2004, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా ఆనాడు పెద్ద ఎత్తున కుంభకోణాలు జరిగాయి దీనిపై బిఆర్ఎస్, ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించింది అయినా ఇప్పటివరకు దొంగలు ఎవరు అనేది తేల్చలేదు ఎందుకంటే ఆ దొంగ బ్యాచ్ అంత టీఆర్ఎస్‌లో చేరింది గనుక ఆ దళారులే ఈ జంపు జిలానీలు,మరుగుదొడ్ల పథకం కూడా ఇదేవిధంగా జరిగింది. కట్టకుండానే, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా చూస్తే వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా అలాగే జరుగుతుందా చూడాలి. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశారు, అర్బన్ ఏరియాకు ఎంత కేటాయిస్తారు? వేలల్లో అర్హులు ఉండగా కేవలం 3500 ఇండ్లు ( మిగితా...2లో )

సూర్య www.suryaa.com



# భూభారతి చట్టం ద్వారా రైతు సమస్యల పరిష్కారం - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



మొదటి పేజీ తరువాయి...

ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ధరణి చట్టంలో భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సాదా బైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్ బి లో ఎన్ని వేల ఎకరాల భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశపెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ,



తహసిల్దార్ దత్తు ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజద్ పాషా, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో

# అవక తవకలు

### - పారదర్శకత లేని ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు- అనర్హులతో నిండిపోయిన జాబితాలు, ఆర్థిక స్తోమత కలిగిన వారికి జాబితాలో పేర్లు

మొదటి పేజీ తరువాయి...

మంజూరు చేశారు, అర్బన్ ఏరియా కు ఎంత కేటాయిస్తారు? వేలల్లో అర్హులు ఉండగా కేవలం 3500 ఇండ్లు ఎంతమందికి ఇస్తారు. మరోపక్క అధికార పార్టీకి సంబంధించిన పట్టణ ప్రముఖ నాయకులతో పాటు, కాన్స్టెన్సీ వైస్ గా పరిస్థితి ఇలాగే ఉంది, గుడిసెల్లో జీవిస్తున్న వారికి ఇంద్రమ్మ సౌభాగ్యం దక్కడం లేదు, ప్రభుత్వంలో చక్రం తిప్పి, ప్రభుత్వం మారాగానే జంపు జిలానిలుగా కాంగ్రెస్ లో చేరిన చోటామోటా నాయకులు, ఎమ్మెల్యే లిస్టులు ఫైనలు చేయాల్సిన బాధ్యత మాకు ఇచ్చారని చెప్పుకుంటున్నారు. లబ్ధిదారుల గుర్తింపు కోసం వార్డ్ అసిస్టెంట్ల నుండి మొదలుకొని, జూనియర్ సీనియర్ అసిస్టెంట్ల వరకు ఈ పనిలో నిమగ్నం చేశారు. వారు ఇంటింటికి తిరిగి విచారణ జరిపారు. వార్డులలో సదస్సులు పెట్టి పేర్లు చదివి వినిపించారు. కొన్ని పేర్లు రహస్యంగా ఉంచారని అప్పుడే ప్రజలు గొడవకు దిగిన పరిస్థితులు ఉన్నాయి. పెద్ద పెద్ద ఇండ్లు బిల్డింగులు దారిద్ర రేఖకు ఎగువనున్నవారికి జాబితాలో పెద్ద ఎత్తున చోటు దక్కిందని బహిరంగంగానే చర్చ జరుగుతున్నది. ఇంతమంది మునిసిపల్ ,ప్రభుత్వ సిబ్బంది అధికారులు జాబితాను పర్యవేక్షిస్తుండగా ఇన్ని అవకతవకలు ఎలా జరుగుతున్నాయి అనేది అనుమానాస్పదంగా ఉన్నది. ఒక వార్డులో ఇందిరమ్మ ఇళ్లకు ఒక్క దరఖాస్తుకూడా రాలేదు, ఒక వార్డులో 99 మంది అర్హులుగా లిస్టు వచ్చింది చాలా విడ్డూరంగా ఉన్నది. ఇందిరమ్మరాజ్యంలో ఇదేలా సాధ్యం? ఇటు ఇందరమ్మ ఇండ్లు, మరోవైపు రాజీవ్ యువ వికాసం, పథకానికి నియోజకవర్గంలో వేళల్లో దరఖాస్తులు వచ్చాయి. రాజీవ్ యువ వికాసానికి, సంబంధించిన రుణాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల వారీగా విభజించి రుణాలు ఇస్తారా? ఒకవేళ ఇలా ఇచ్చిన మధ్య దళారుల బెడద పొంచి ఉన్నది. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అర్హులైన వారికి అన్యాయమే జరిగింది. వారి వారి కార్పొరేషన్లకు సంబంధించిన రుణాలను బినామీ పేర్లతో అధికార పార్టీ తో అంటగాగే వారే లబ్ధి పొందారు. అరకొర తప్ప పూర్తిగా తప్పుదారి పట్టించారు. అర్హులకు చాలా అన్యాయం జరిగింది. వారే ఇప్పుడు నియోజకవర్గంలో, అర్బన్ ఏరియాలో అంట కాగుతున్నారు, మొదటి నుండి కాంగ్రెస్ జెండా మోసిన వారికి, ఈ నియోజకవర్గ శాసనసభ్యున్ని గెలిపించటనికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలకు నిరాశే మిగులుతున్నది. వారు కూడా నిస్పృహలో ఉన్నారు. నిజాయితీగా పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవకతవకలపై ఆందోళన చెందుతున్నారు. దళారులు, పీఏల, పై ఆధారపడి ఎమ్మెల్యే నిర్ణయాలు తీసుకుంటున్నారని బహిరంగంగానే చర్చ జరగడమే కాక పత్రికలు సైతం గగ్గోలు పెట్టాయి అయినప్పటికీ పెద్దగా మార్పు ఏమి రాలేదు. కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలతో కూనారిల్లుతున్నది. ఒక దళితుడి కాంపౌండ్ వాల్ కూల గొడితే, ఒక వర్గం అండగా నిలిస్తే, ఎమ్మెల్యేకు దగ్గరగా ఉండే మరో వర్గం ఆ దళితుడి విషయంలో ఓదార్పు చూపకుండా దాన్ని ఆసరా చేసుకుని మరో వర్గంపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేసి కేసులు బుక్ చేసే వరకు తీసుకెళ్లింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలను అట్టడుగు స్థాయి ప్రజల వరకు తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసుకునే బదులు గ్రూపు రాజకీయాల్లో మునిగి తేలుతున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ చేసే తప్పుడు ప్రచారాలను సైతం అడ్డుకోలేని అనిశ్చిత పరిస్థితుల్లో బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ ఉంది.తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ఏ పేదలకైతే అందాలో వారికి అందేలా చర్యలు తీసుకోవడంలో నిజమైన కాంగ్రెస్ కార్య కర్తలు ముందుడాలి. వారికి చేరేలా కృషి చేయాలి కాంగ్రెస్ ఒకే పార్టీగా ఉండాలంటే అటువంటి గ్రూపి స్టులపై యుద్ధం ప్రకటించాలి. ఈరోజు బిజెపి అనుసరిస్తున్న విధానాల పట్ల వ్యతిరేకంగా పనిచేస్తున్న శక్తులు కాంగ్రెస్ వైపు చూస్తుండగా కాంగ్రెస్ మాత్రం నేల చూపులు చూస్తున్నది. ఎక్కడో రాహుల్ గాంధీ కార్యక్రమం చేస్తే ఇక్కడ చంకలు గుద్దుకోవడం కాదు, ఈ జిల్లాలో, మన నియోజకవర్గంలో మన పథకాలను ప్రజల్లో ఎంతవరకు తీసుకెళ్లాం అనేదే ముఖ్యం, ఎంతమంది లబ్ధిదారులకు చేరువయ్యాం అనేది ముఖ్యం. కనక బేషజాలు వీడి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయి వరకు అర్హులైన వారికి చేరేలా కృషి చేస్తారని భావిస్తున్నాము. లేనిపక్షంలో ప్రజలతో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఓపిడిఆర్ హెచ్చరిస్తున్నది. ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని డిమాండ్ చేస్తున్నాం అని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## నకిలీ ఎస్సి కుల ధ్రువీకరణ పత్రంతో

# ఉద్యోగం

### - జిల్లా వ్యవసాయ అధికారి పై కఠిన చర్యలు తీసుకోవాలి
### - దళిత సంఘాల డిమాండ్

**వాంకిడి ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

కొమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖలో నకిలీ ఎస్సి కుల ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగం చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి రావూరి శ్రీనివాస్ పై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, సమతా సైనిక్ దళ్ నేతలు డిమాండ్ చేశారు.వాంకిడి మండల కేంద్రంలోని నీ జేత్వాన్ బుద్ధ విహార్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో, జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ రావూరి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా వ్యక్తి అని, హరిజన మాల కులాన్ని ఎస్సిగా చూపిస్తూ నకిలీ ధ్రువీకరణ పత్రాలతో గత ఎనిమిదేళ్లుగా ఉద్యోగం చేస్తున్నారని ఆరోపించారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో “హరిజన మాల” అనే కులం ఎస్సి జాబితాలో లేకపోవడం, ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్‌లో ఎలాంటి గుర్తింపు లేకపోవడం గమనించాల్సిన విషయమని ఆయన తెలిపారు. ఇటీవల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ధ్రువీకరణ ప్రక్రియలో ఈ విషయంలో నిజాలు వెలుగుచూశాయని చెప్పారు.ఈ మేరకు ఇప్పటికే శాఖ కమిషనర్, డైరెక్టర్లకు సంబంధిత సంఘాలు ఫిర్యాదు చేశాయని పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర ఎస్సి, ఎస్టీ వర్గ ఉద్యోగుల పట్ల ఆయన ప్రవర్తన కూడా అనుమానాస్పదంగా మారిందని, మరో అధికారికి సంబంధించిన విద్యార్థిని



విషయంలో జరిగిన సంఘటనతో ఇది బహిర్గతమైందని తెలిపారు.ఈ సమావేశంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్‌చార్జి దుర్గం సందీప్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జైరాం ఉప్రే, కార్యదర్శి రాంటెకె ప్రతాప్, మాలి సంఘం నాయకుడు నానాజీ, అంబేద్కర్ సంఘం నాయకులు రోషన్, దుర్గం మనోజ్, జైపాల్, మహేష్, రమేష్ పోచలు, మాజీత్, చునార్కర్ నూతన్, శ్రీకాంత్, ఎక్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల తాళాలు పగలగొట్టి దొంగలు చోరీ

**కడెం,ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన బుచ్చగౌడ్, నాలం రామక్క అనే ఇద్దరు ఇళ్లలో ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ చోరీలో సుమారు 2 తులాల బంగారం,10 తులాల







వెండి,3200 రూపాయల నగదు దొంగలు ఎత్తుకెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటికి తాళాలు ఉన్న విషయాన్ని గమనించి దొంగలు చోరీకి పాల్పడ్డట్టు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ సిఐ అజయ్, ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ద్వారా పోలీసులు విచారణ చేపడుతున్నారు. గడిచిన నెలరోజుల్లోపే ఒకే గ్రామంలో ఒక నాలుగు ఇళ్లలో దొంగలు చోరీకి పాల్పడడంతో స్థానికులలో చర్చనీయంగా మారింది , పోలీసులు దొంగలను పట్టుకొని కఠిన శిక్షలు విధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం

# కావాలని రైతుల రాస్తారోకో

**లక్ష్మణచందా , ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలోని రైతులు గురువారం ఉదయం నిర్మల్, లక్ష్మణచందా రహదారి పై రాస్తారోకోకి దిగారు. ఆ గ్రామానికి ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లేదని, ఇప్పుడైనా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. గతంలో గత ప్రభుత్వాలు ఈ గ్రామానికి వేర గ్రామాల డీసీఎంఎస్ సెంటర్ల ఇన్చార్జీలు వచ్చి కొనుగోలు చేసేవారు. వారు కాకుండా దళారులకు వరి ధాన్యం అమ్మి మోసపోయే వారిమీ అని వాపోయారు. వారికి తగిన న్యాయం జరగడం లేదని ఏ అధికారులు కూడా పట్టించుకోవడంలేదని, ఈ గ్రామానికి ఇప్పటివరకు డిసిఎంఎస్ గాని ఐకెపి గానీ ఏ సెంటర్ లు లేవని, గతంలో ఒక సెంటర్ వచ్చి వాపసు పోయిందని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో గొడవ జరుగుతుండగా ఎమ్మార్వో రావాలి, ఎమ్మెల్యే రావాలి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావాలి అని నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసు సిబ్బంది మరియు ఎస్సై మాలిక్ రెహ్మాన్ వచ్చి తహసిల్దార్ జానకి తో ఫోన్లో రైతులకు మాట్లాడించగా ఆమె రైతులతో ఈరోజు సాయంత్రం వరకు సబ్ సెంటరు ఆర్డర్ వస్తుందని, రేపటి వరకు సబ్ సెంటర్ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామని రైతులకు తెలిపారు. అయినా గాని రైతులు ఆమె మాట మీద మాకు నమ్మకం లేదని గతంలో కూడా వేరే సమస్య మీద మాకు న్యాయం చేయలేదని రైతులు ఆగ్రహించారు. ఆమె ఇక్కడికి తప్పనిసరిగా రావాల్సిందే అని వారు కోరారు. రాని యెడల గ్రామ రైతులందరం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని పొట్టపెల్లి కె గ్రామస్తులు తెలిపి ఈ ధర్నాని ఎట్టకెళ్ళకే ముగించినట్టు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాలిక్ రెహమాన్, పోలీస్ సిబ్బంది, మరియు గ్రామ రైతులు కోమటి రమణ, పోతుగంటి రమేష్, పోతుగంటి సాగర్, మల్లేష్, రవీందర్, సాగర్, శనిగారపు సాయన్న, అఖిల్, అశోక్, చెందాల నరసయ్య, జెడ్డి శ్రీనివాస్, ప్రశాంత్, భూమేష్, పోశెట్టి, ముస్కు మోహన్ రెడ్డి, మరియు గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## భర్త అక్రమసంబంధాన్ని బహిర్గతం చేసిందని కసితో భార్యను కత్తితో దాడి

**గుడిహత్నూర్,ఏప్రిల్24, సూర్య మేజర్ న్యూస్:**

ఒక వివాహిత మహిళలతో పెట్టుకున్న అక్రమ సంబంధాన్ని భార్య పసికట్టి పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించి తన పరువు తీసిందని భార్యపై కోపాన్ని పెంచుకోని ఆమెను ఎలాగైనా అడ్డు తొలగించి తాను వివాహేతర సంబంధం పెట్టుకున్నా మహిళతో ఉండవచ్చని దుర ఉద్దేశంతో భార్యను కత్తితో మెడపై అత్తి కిరాతకంగా దాడి చేసిన సంఘటన గురువారం ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండల కేంద్రంలో సంభవించింది. ఈ కేసు కు సంబంధించిన విషయాలను ఇచ్చోడ సీఐ భీమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని లట్పటే మారుతికి 13 సంవత్సరాల క్రితం యస్.సి కాలోనికి చెందిన ముండే. సూర్యకాంత్ కూతురు కీర్తి తో వివాహం జరిగింది.వీరి సంసారం కొంత సంవత్సరాలు సాఫీగా సాగింది.అయితే మారుతి గత ఐదు సంవత్సరాల క్రితం స్థానికంగా ఒక డైరీ ఫామ్ నిర్వహించగా దాని నిర్వహణకు ఎనిమిది లక్షల వరకు అప్పులు చేశాడు.ఈ క్రమంలోనే ఒక వివాహిత మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో ఈ విషయం భార్య కీర్తికి తెలియడంతో భర్త అక్రమ సంబంధం పై భార్య నిలదీయడంతో భార్య భర్తల మధ్య గొడవలు జరిగాయి.కీర్తి భర్త పై కోపంతో తన పుట్టింటికి వెళ్ళగా గత కొన్ని రోజుల క్రితం పెద్దమనుషుల సమక్షంలో ఈ విషయమై పంచాయితీ నిర్వహించారు.ఒకవైపు అప్పులు మరోపక్క అక్రమ సంబంధాన్ని భార్య పసిగట్టి పెద్ద మనుషులు సమక్షంలో పంచాయితీ నిర్వహించడంతో తమ పరువు ను భార్య పెద్ద మనుషుల సమక్షంలో తీసిందని కోపంతో భార్యను ఎలాగైనా అడ్డు తొలగించి తాను పెట్టుకున్న అక్రమ సంబంధం మహిళతో ఉండవచ్చునే ఉద్దేశంతో హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు.మృతురాలు కీర్తి గత కొన్ని రోజుల నుండి తల్లిదండ్రుల వద్ద పుట్టింట్లోనే ఉంటుంది.గురువారం ఉదయం కీర్తి తల్లిదండ్రులు పని నిమిత్తం బయటికి వెళ్లడంతో ఇంటి పక్కన ఉన్న గల కుళాయి నల్లకు మంచినీళ్ళు తీసుకురావడానికి వెళ్లిన కీర్తిని గుర్తించి ఇదే అదునుగా భావించిన నిందితుడు మారుతి వెనుక నుండి సైలెంట్ గా కత్తితో ఆమె మెడ పై దాడి చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో ఆమె అపరస్మారక స్థితిలో పడిపోవడంతో అధిగమించిన స్థానికులు వెంటనే 108 వాహనానికి కాల్ చేసి అదే వాహనంలో చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిందని తెలిపారు. మృతురాలి తండ్రి సూర్యకాంత్ ముండే ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ భీమేష్ పేర్కొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో

### పిల్లలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం

**రెబ్బెన, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని శ్రీ భీమన్న మైదానంలో ఈ నెల 26 నుండి చిన్నారులకు (18 సంవత్సరాల లోపు పిల్లలకు ) ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వాలిబాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్ లో శిక్షణ ఉంటుందన్నారు. 25 రోజుల పాటు ఇవ్వనున్న క్రీడా శిక్షణ పట్ల ఆసక్తి ఉన్న చిన్నారులు,విద్యార్థులు (18 సంవత్సరాల లోపు వయసున్న వారు ) ఈ నెల 26 తేదీ సాయంత్రం 4.00 గ లకు శ్రీ భీమన్న మైదానం వద్దకు హాజరై వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## చెక్ బౌన్స్ కేసులను రాజీ పద్ధతుల్లో పరిష్కరించుకోవాలి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి.

**నిర్మల్ ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

చెక్ బౌన్స్ కేసులను రాజీ పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి అన్నారు.గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బ్యాంకు అధికారులతో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని బ్యాంకులు, చిట్ ఫండ్స్ లలో నమోదై, పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను పరస్పర రాజీ మార్గాన పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### హన్వీ జన్మదినం సందర్భంగా

## పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**మందమర్రి, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

అండ్లూరి సింధూజ, సురేష్ దంపుతుల కుమార్తె హాన్వి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జంగంపల్లి ఓదెలు, మండలంలోని మామిడిగట్టు గ్రామంలోని కొత్తపల్లి రాజక్క ఇరువురు పేద కుటుంబాలకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యవసరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్



కుమార్ లు మాట్లాడుతూ కొత్తపల్లి రాజక్క భర్త అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, జంగంపల్లి ఓదెలు ఆర్థిక పరిస్థితి బాగాలేక కటిక పేదరికంలో వారి కుటుంబ సభ్యులు జీవిస్తున్నారని తెలిపారు. హాన్వి



పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి నిరుపేదలకు నిత్యవసరకులు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి హాన్వి కి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వారి పెళ్లి రోజు, పుట్టినరోజు వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పెళ్లిరోజు, పుట్టినరోజు వేడుకలు ఉన్నప్పుడు తమ సొసైటీనీ సంప్రదిస్తే వారి వంతుగా, తామే పేద ప్రజలకు సహాయం చేస్తామని తెలిపారు. దేశంలో ఎంతోమంది ఆకలితో అలమటించిపోతున్నారని, వారందరికీ మనమంతా కలిసి ఆహారం అందించి, దేశంలో ఆకలి మరణం లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన హాన్వీ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు సొసైటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు జావిద్ పాషా, లోబో, చింటూ, చందు, సంజయ్, రాజ్ కుమార్, సాయి తేజ, మణిరాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా భూసమస్యలు దూరం

**లోకేశ్వరం,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు తొలగిపోతాయని లోకేశ్వరం రైతు వేదికలో రైతులతో, మండల నాయకులతో,



అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తెలిపారు.అంతేకాకుండా భూ సమస్యలు తీర్చాలన్న ఉద్దేశంతో భూభారతి,నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని తెలిపారు.భూ చట్టాల నిపుణులు,రిటైర్డ్ ఉద్యోగులు,న్యాయ నిపుణులను ఎన్నోసార్లు సంప్రదించిన తర్వాత భూభారతి కార్యక్రమం ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. భూభారతి చట్టం ప్రకారం భూ వివాదాల పరిష్కారం కోసం ఆర్డీవో, కలెక్టర్ సీసీఎల్ఏ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలియజేశారు. పట్టా మార్పిడి ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు.సాదా బైనామా తీసుకువచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కిషోర్,బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్,భీమ్ రెడ్డి,పిఎసిఎస్ రత్నాకర్ రావు, ఎమ్మార్వో మోతీరామ్,ఎంపీడీవో వెంకట రమేష్,అధికారులు నాయకులు,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కళామాతల్లి బిడ్డకు ఘన సన్మానం

**నిర్మల్ ,(కుబీర్)ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామంలోని చిన్న ఆంజనేయస్వామి ఆలయము వద్ద సినీనటుడు,మేకప్ ఆర్టిస్ట్ బాపనపల్లి వెంకటస్వామి"రావణబ్రహ్మ"ఏకపాత్రాభినయం ప్రదర్శించారు.ఈ సందర్భంగా నటునికి మాజీ ఎంపీపీ వడ్నం జ్యోతి నాగేశ్వర్,గురుస్వామి పుప్పాల పీరాజి,యువ నాయకుడు గోరేఖర్ సంతోష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధి సాప పండరి,గ్రామస్తులు సంతోష్ పటేల్,దొంతుల దిగంబర్,స్వర్గం లక్ష్మణ్,శాంతు సేట్,పుప్పాల సురేష్,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## శాంతి ర్యాలీ నిర్వహించిన వయోధికులు

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి, అంబేద్కర్ విగ్రహ కూడలి వరకు,జమ్మూ,కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో



మరణించిన వారి ఆత్మ శాంతికై గురువారం కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించిన సీనియర్ సిటిజన్లు పాల్గొన్న సీనియర్ సిటిజన్ల రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, నాయకులు జయదేవ్ , నారాయణ,శివప్రసాద్, తూడూరు ప్రకాష్, కలికోట రమణయ్య, నాగేశ్వర్ రావు, బి.నర్సయ్య ,కోటేశ్వర రావు, చిలుక లక్ష్మీనారాయణ ,పుర్క సీతారాం, వాహాబ్, పురుషోత్తం,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి అయితలేదని జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**కాగజ్నగర్ రూరల్, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ పట్టణంలోని అశోక్ కాలనీకి చెందిన కనకం సదానందం(39) మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో బుధవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టౌన్ సీఐ. పల్నాటి రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సదానందం కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత సంవత్సర కాలంగా సంబంధాలు చూస్తున్నప్పటికీ వివాహం కాకపోవడంతో మద్యానికి బానిస అయ్యాడు. వివాహం విషయమై కుటుంబీకులు సర్ది చెప్పినప్పటికీ మద్యం మత్తులో ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుని అన్న కనకం రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు.

## అగ్నికి ఆహుతి అయిన ఈత చెట్లు

**భైంసా రూరల్,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామ వాగు సమీపంలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సుమారు 5వేల ఈత చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన మాటేగాం గ్రామస్తులు ఊట ఊటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేసి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న నిర్మల్ ఫైర్



స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజలింగు అగ్నిమాపక వాహనం ద్వారా సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అర్పించేశారు.వీరితోపాటుగా మాటేగాం గ్రామస్తులు ఉన్నారు.

ప్రధానమంత్రి గతి శక్తి వివరాలను

# నమోదు చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రధానమంత్రి గతి శక్తి పోర్టల్ వివరాలను నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ప్రధానమంత్రి గతి శక్తి వివరాల నమోదుపై విద్య, వైద్య, శిశు సంక్షేమ, రహదారులు, త్రాగునీటి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి గతి శక్తి పోర్టల్ లో జిల్లాలోని



అన్ని యాజమాన్య ఆధీనంలో గల పాఠశాలల వివరాలు, పాఠశాలలలోని సౌకర్యాల వివరాలు, జిల్లా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలు, రహదారుల వివరాలు, త్రాగునీటి వనరుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గతంలో నమోదు చేసి ఉంటే ఇప్పుడు చేయవలసిన వివరాలు పోర్టల్ లో సమర్పించాలని, తద్వారా సౌకర్యాలు లేని గ్రామాలను ఎంపిక చేసి అవసరమైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి జిల్లా స్థాయి అధికారులు లాగిన్ ఐడి కలిగి ఉండాలని, ప్రధానమంత్రి గతి శక్తి పోర్టల్ లో 70 మంత్రిత్వ శాఖల వివరాలు ఉంటాయని, జిల్లా శాఖల అధికారులు తమ వివరాల నమోదులో శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, ఇన్చార్జి జిల్లా విద్యాధికారి ఉదయ్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్లు ప్రభాకర్, కృష్ణ, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతం కుమార్, ప్రధానమంత్రి జన్ మన్ సమన్వయకర్త మణివేలు, ఎన్.ఐ.సి. సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఈజాక్ మంచిర్యాల జిల్లా కార్యవర్గం ఎన్నిక

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో టీజీఈ జాక్ మంచిర్యాల జిల్లా కార్యవర్గం ఎన్నిక గురువారం జరిగింది.చైర్మన్‌గా గడియారం శ్రీహరి,జనరల్ సెక్రటరీగా కే వనజా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అడిషనల్ సెక్రటరీ జనరల్ కే.శంకర్,కో చైర్మన్లు జీ.చక్రపాణి,ఎల్.క్రిష్ణ,బి.వెంకటేశ్వర్లు,ఎ.సుభాష్,జీ.సుమిత్,పి.సంజీవ్, ఎ.రమేష్,డి వేణుగోపాల్,పి.సత్తయ్య, ప్రభాకర్,శ్రీపతి బాపు రావు,పొన్న మల్లయ్య, దుర్గా ప్రసాద్,కే వి ఎల్ ఎన్ మూర్తి,రాజేశ్వర్,డిప్యూటీ చైర్మన్లు భూముల రామ్మోహన్,ఎ.సుధాకర్,వైస్ చైర్మన్లుగా మోహన్,రాజ వేణు,చీపెల్లి.బాపు,బి. మనోజ్, ఎం. జయ కృష్ణ ,ఎస్. గంగాధర్,బి.రవీందర్,ఎన్. కిషన్,ఎస్.బాలకిషన్ రావు,ఆర్.రవి కిరణ్,బి. శ్రావణ్ కుమార్,ఎ.సునీత,ఎన్.గోపాల్, మోసిన్ అహ్మద్,బి.వెంకటరమణ,ఫైనాన్స్ సెక్రటరీగా ఎ.సతీష్ కుమార్,పబ్లిసిటీ సెక్రటరీగా జె.రామ్ కుమార్,సెక్రెటరీలుగాఅజార్,తిరుపతి,వెంకటేశంల ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు వెల్లడించారు.నూతనంగా ఎన్నికైన టీ జీ ఈ జాక్ మంచిర్యాల జిల్లా చైర్మన్,సెక్రటరీ జనరల్,కార్యవర్గ సభ్యులకు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దివస్ వేడుకలు

**కాసిపేట, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దివాస్ ను ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ , ఎంపీఓసఫ్దర్ అలీ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని ,1993 ఏప్రిల్ 24 నుండి అమల్లోకి వచ్చిందని కావున ప్రతీ ఏటా ఏప్రిల్ 24 నుజాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ప్రభుత్వ పథకాలను గ్రామ అందుబాటులోకి తేవడం కోసం పంచాయతీరాజ్ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు.కార్యక్రమంలో ఎంపిఓ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చెప్పినట్టు పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అంటే గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రతి గ్రామపంచాయతీ దేశంలోనే ఆదర్శ గ్రామంగా నిలవాలని ముఖ్యంగా పల్లెల్లో పారిశుధ్యం, పచ్చదనం, పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ, పంచాయితి కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకున్న వారిని సన్మానించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు, క్రమబద్ధీకరణ రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను రెగ్యులరైజ్ చేసుకున్న జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతానికి చెందిన పలువురిని జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా పంచాయతీ అధికారి




శ్రీనివాస్ తో కలిసి వారిని శాలువాలతో సన్మానించారు. వారికి శపుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు అందరికీ వీరు ఆదర్శమని తెలిపారు. ఈ నెలాఖరుతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ముగుస్తుందని అన్నారు. కావున ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు.

## వడదెబ్బతో వృద్ధురాలి మృతి

**జన్నారం, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం టిజి పల్లెకు చెందిన రసమల్ల భూదేవి (60) అనే వృద్ధురాలు గురువారం తెల్లవారుజామున వడదెబ్బతో మృతి చెందినట్లు ఆమె కుమారుడు రసమల్ల స్వామి తెలిపారు. బుధవారం సొంత పనులకు వెళ్లి ఎండ దెబ్బతో అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లగా తెల్లవారుజామున మృతి చెందిందని స్వామి తెలిపారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా తిరుపతి రెడ్డి

**జన్నారం, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా మందమర్రి కి చెందిన కొంగల తిరుపతి రెడ్డి నీ నియమించినట్లు రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం మోహన్ రెడ్డి గురువారం జన్నారంలో తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డికి నియామక పత్రాన్ని మోహన్ రెడ్డి అందజేశారు. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడానికి జిల్లా నలుమూలల నుంచి జిల్లా కమిటీలు ప్రాతినిధ్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పనిచేసే వారికే పదవులు అప్పజెప్పడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే మందమర్రికి చెందిన తిరుపతిరెడ్డిని జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం నూతనంగా నియామకమైన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెడ్డి సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా తనను నియమించిన జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డికి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరహరి శ్రీధర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏలేటి సత్యనారాయణ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.



జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో

## నిలపెట్టడం అభినందనీయం

**నిర్మల్ ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

ఇంటర్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్‌లోని డిసీసీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినిలను అభినందించారు. బైపీసీలో ఎస్ ఆర్ కళాశాలకు చెందిన శ్రీహర్ష 438, ఎంపీసికు చెందిన లక్ష్మీప్రసన్న 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో నిలవడం ప్రశంసనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ద్వితీయ సంవత్సరంలోనూ మంచి మార్కులు సాధించి జిల్లా పేరును అగ్రస్థానంలో నిలపాలని, ఉత్తమ భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్, జోనల్ ఇంచార్జి, కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్ ,పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, కొట్టే శేఖర్, గాజుల రవి కుమార్, జిషాన్ అలీ,ప్రశాంత్ తదితరులు ఉన్నారు.







## ఆర్టీసీని నిండా ముంచిన టి.ఆర్.ఎస్.పార్టీ

**నిర్మల్ ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

పది సంవత్సరాలు ఆర్టీసీ కార్మికుల శ్రమను దోచుకొని పనిబారంతో ఆర్టీసీ కార్మికుల ఆత్మ అత్యలకు గురిచేసి యూనియన్ నాయకులకు నోరెత్తకుండా చేసిన గులాబీ పార్టీ టి ఆర్ ఎస్ పార్టీని క్షమించే ప్రసక్తే లేదని అని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.అర్.రెడ్డి తెలిపారు.గతంలో సమ్మె చేస్తే ఉద్యోగాలు పోతాయని బెదిరించి 33 మంది కార్మికుల ఆత్మ అత్యలకు కారకుడయ్యాడని. 2017,2021 ఈ రెండు పి.ఆర్.సి.లు గత ప్రభుత్వమే ఇవ్వాలి.అది ఇవ్వలేక మొసలి కన్నీరు కారుస్తూ చలో వరంగల్‌కు రావాలని మబ్య






పెడుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.అప్పుడే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసాము గవర్నర్ సహకరించడం లేదని కార్మికులను రెచ్చగొట్టి రాజభవన్‌ను ముట్టడించేటట్టు చేసింది టి. ఆర్.ఎస్ ప్రభుత్వమే అని తెలియచేసారు. విలీనం చేసినవాడు ఆపైంటెంట్ డే ఎందుకు ప్రకటించలేదని ఎద్దేవ చేశారు.కే.సి.ఆర్.కే.టి. ఆర్.హరీష్ రావ్,కవిత ఈ నలుగురు ఆర్టీసీ కార్మిక ద్రోహులే గులాబీల దొంగలే.టి ఎం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి టిఅర్ఎస్ సభకు రావాలని తప్పుడు ప్రకటన ఇప్పించారని ఆ ప్రకటన ఆయన చేయలేదని రాష్ట్రములో ఉన్న ఎ డిపో కార్మికులు ఈ ప్రకటన నమ్మవద్దని ఎవరు ఆ సభకు వెళ్ళవద్దని టి.ఎమ్.యు.ఏ రాజకీయ పార్టీకి అనుబంధ యూనియన్ కాదని ఏ ఆర్ రెడ్డి ప్రకటించారు.ఆర్టీసీ కార్మికులు వదంతులు నమ్మవద్దని మే 7 న తలపెట్టిన సమ్మెకు యూనియన్లకు అతీతంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## టీచర్ వెళ్లొద్దని కంట నీరు పెట్టిన విద్యార్థులు

**మామడ,ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలంలోని చెరువుముందు తండా ప్రాథమిక పాఠశాలలో ఏడేళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు సుప్రియ అంతర్ జిల్లా బదిలీల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆమె పాఠశాల నుంచి రిలీవ్ కాగా పోషకుల సమావేశం ఏర్పాటు చేశారు. తమకు బోధించిన టీచర్ బదిలీపై వెళ్లడాన్ని తట్టుకోలేక విద్యార్థులు కన్నీటి పర్యాంతమయ్యారు. ఇదే పాఠశాలలో ఉండి తమకు బోధించాలని వేడుకున్నారు.



## ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి
### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా నిరంతరం నీటిని అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని సిర్పూర్– యు మండల కేంద్రంలోని పంపు హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్



మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పైప్ లైన్ల ద్వారా నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలలో నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటివి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు మడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపికైన అర్హత గల లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని తెలిపారు. అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా మండల ఎ.ఈ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు
### - జిల్లా అదినపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.




గురువారం జిల్లాలోని లింగాపూర్ మండలం జూలంధార గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా ప్రారంభించాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సొంత ఇంటికాలను సహకారం చేసుకోవాలని తెలిపారు. డ్వాక్రా మహిళా లబ్ధిదారులకు రుణాల మంజూరుకు పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని, అర్హులైన వారికి సత్వరమే రుణాలు మంజూరు జరిగే విధంగా ఐ.కె.పి. ఎ.పి.ఎం.కు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆర్థిక చేయుతనందించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని త్రాగునీటి వనరులను పరిశీలించారు. వేసవికాలం అయినందున ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఆర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం.

**నిర్మల్ ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. సెకండ్ ఇయర్లో ఎంపీసీ - విభాగంలోఎం. శ్రీనిధి 991, సృజన -986,



బై.పి.సి విభాగంలో సి హెచ్. శ్రీహర్ష 992, బి. వైష్ణవి -991, మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ. విభాగంలో పి´ లక్ష్మీ ప్రసన్న 467, ఏ. స్వాతి 466, ఉమ్మె ప్రేమాన్ 466, జె. సాహితి 464, సి హె చ్, శ్రీజ 462, డి.శ్రీనిధి 462,ఎం. పల్లవి 462, ఎం హాసిని 461, జి. రష్మిత -461,బైపీసీ - విభాగంలో బి. శ్రీహర్ష 438, కే. అఖిల 436, డి.శివాని 434,కే. శరణ్య 434, ఎం. సంజన 433, కే. సంకీర్తన 431,మార్కులు సాధించారు.విద్యార్థులను కళాశాల డి జి ఎం గోవర్ధన్ రెడ్డిశాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోజోనల్ ఇంచార్జ్ నగేష్, ప్రిన్సిపల్ శ్రీనివాస్,అధ్యాపకులు పాల్గొన్నారు.

## విశ్రాంత అధ్యాపకుడికి ఘన నివాళి.

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ ఎస్.కె.ఇ డిగ్రీ కళాశాలలో దాదాపు మూడు దశాబ్దాలకు పైగా జంతుశాస్త్ర అధ్యాపకుడిగా మరియు కొంతకాలం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా పనిచేసి ఇటీవల కన్నుమూసిన జాన్ బర్నబాస్ కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు గురువారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాన్ బర్నబాస్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు అధ్యాపకులు మౌనం పాటించారు.ఈ సందర్భంగా జాన్ బర్నబాస్ విద్యార్థులకు అందించిన సేవలను పలువురు అధ్యాపకులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మీనరసింహం, అకడమిక్ కోఆర్డినేటర్ డి.జనార్ధన్, అధ్యాపకులు ఎం.రాజేశ్వర్, టి.దత్తాత్రేయ,ఇ.శారద,ఎస్.వెంకటేశ్వర్లుడా.వి.దేవేందర్,సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్ సత్యం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణం లోని ఎమ్మెల్సీ నివాసం లో గురువారం నాడు కౌటల మండలం తాటిపల్లి మాజీ సర్పంచ్ ఆలోనే బందు,మాజీ వార్డు మెంబర్ గోలెం రమేష్,మరియు నాయకులు లింగయ్య, తులసి రామ్, సురేష్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ 24 రోజున

## కొరటికల్లో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**మామడ,ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని కొరిటికల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకర్షించాయి. ఇందులో జిల్లా విద్యాధికారి రామారావు, ఎంఈవో వెంకటరమణ రెడ్డి, నాయకులు నల్ల లింగారెడ్డి, ఏలూరి దువేందర్, లింగారెడ్డి, మూగల రత్నయ్య, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రగతి పత్రాల పంపిణీ

**సోన్,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలంలోని సిద్దులకుంట ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తరగతి వారిగా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ప్రగతి పత్రాలు పంపిణీ చేశారు.అనంతరం ఎండాకాలం లో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి,ఉపాధ్యాయులు కడారి దశరథ్,చంద్రశేఖర్ రావు,టి.నరెందర్,బి.నరేందర్,భూమారెడ్డి,ముర్తుజాఖాన్,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**కడెం,ఏప్రిల్ 24 సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ఖానాపూర్ సీఐ అజయ్ అన్నారు. గురువారం కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ కెమెరాల అవగాహన పట్ల అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## నిజమైన అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చూడాలి.
### - అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న నాయకులపై, వారికి సహకరించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి- ఎంసిపిఐయు పార్టీ డిమాండ్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయాలలో ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిజమైన అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏవో కృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేర్ల జాబితాలో అర్హుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు వచ్చాయని, పారదర్శకత లేకుండా కొంతమంది అధికారులు సర్వే నిర్వహించారని, కొంతమంది కమిటీ నాయకులు ఏ పేరు చెప్తే ఆ పేర్లను మాత్రమే జాబితాలో పొందుపరిచారని, దీనివల్ల నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని, కూలి నాలి చేసుకునే వాళ్లకు తప్ప సింగరేణి రిటైర్మెంట్ కార్మికుల, వ్యవసాయ భూములు కలిగిన వాళ్ల, సొంత ఇల్లు ఉన్న వారి పేర్లను కూడా ఈ లిస్టులో చేర్చారని, ఎన్నో ఏళ్ల నుండి అద్దె రూములలో నివసిస్తున్న వారి పేర్లు మాత్రం ఈ జాబితాలో రాలేదని, ఇందిరమ్మ ఇండ్ల విషయాలలో చాలామంది నాయకులు పైరవీలు చేస్తూ అమాయక ప్రజల నుండి డబ్బులు దండుకుందామని ఆలోచనలో ఉన్నారని, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు నమోదు చేసిన సర్వే అధికారులపై వారిపై ఒత్తిడి తెచ్చి పేర్లు నమోదు చేసేలా చేసిన నాయకులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, నిజమైన అర్హులను ఎంపిక చేయాలని వారి వద్ద నుండి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకొని సంబంధిత అధికారులు ఎంక్వయిరీ చేసి తప్పుడు సమాచారం అందించిన వారిపై తగు చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఎటువంటి ప్రభుత్వ పథకాలకు అర్హులు కాకుండా వారిపై అనర్హత వేటు వేయాలని అప్పుడే నిజమైన అర్హులు లబ్ధి పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని లంబాడిగూడ ,సలుగుపల్లి గ్రామాలలోని యువత కోసం సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప , చేతన ఫౌండేషన్ సహకారంతో నేడు గురువారం ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ రాజీవ్ చౌక్ లో ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో కాశ్మీర్ లో పహల్గం లో పర్యటుకులపై దాడి చేసి 26మందిని హతమార్చి మారణహోమం సృష్టించిన ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపి మృతుల చిత్ర పటాలకు శ్రద్ధాంజలి ఘటించారు.. ఈ సంధర్భంగా మాట్లాడుతూ కాశ్మీర్ అందాలను చూడడానికి వచ్చిన పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన లష్కర్ తోయిబా ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఇంత పెద్ద మారణహోమం జరుగుతుంటే కేంద్ర నిఘా వర్గాలు ఏం చేస్తున్నాయనీ భద్రతా బలగాలు పూర్తి గా వైఫల్యం చెందాయనీ దేశంలో బిజెపి పాలనలో రక్షణ లేకుండా పోయిందనీ ప్రపంచంలో ఏ దేశం కూడా ఉగ్రవాదులు పెంచిపోషిస్తున్న దేశాలకు ఆర్థిక సహాయం నిలిపి వేయాలని మాట్లాడటం జరిగింది.. ఈ కార్యక్రమంలో క్యాతన్నల్లి మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ జంగం కళ, మాజీ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు బత్తుల వేణు, గోపురాజం ,ఎర్రబెల్లి రాజేష్, ప్రేమ్ సాగర్, పలిగిరి కనకరాజు ,యువనాయకులు రామ్ సాయి, రామకృష్ణ, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

**భైంసా రూరల్,ఏప్రిల్ 24,సూర్య మేజర్ న్యూస్**

బైంసా మండలంలోని హంపోలి(కే) గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న తొమ్మిది మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో సీట్లు రావడం జరిగింది. ఉన్నత చదువులకు అర్హులైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ పూలమాలలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ముత్యం,అంగన్వాడి టీచర్ యశోద,యువకులు,విద్యార్థులు,తల్లితండ్రులు పాల్గొన్నారు.